అక్షరం
09 Apr 2026 - Page 3
epaper.aksharamtelugudaily.com

# చదువు, క్రీడలతోనే మంథని జేఎన్టీయూ కళాశాలకు పేరు ప్రఖ్యాతలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 08 అక్షరం న్యూస్:

చదువు, క్రీడలతోనే కళాశాలకు పేరు ప్రఖ్యాతలు వస్తాయని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య. బులుసు విష్ణువర్ధన్ అన్నారు. ఇటీవల హుజూరాబాద్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మంథని జేఎన్టీయూ విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించగా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ వీరిని ప్రత్యేకంగా అభినందించారు. బాలుర బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో బి. సాయిదీప్ మరియు సిహెచ్. వంశీ ప్రథమ బహుమతి, బాలికల బాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో యం. మైత్రి ప్రథమ బహుమతి, బాలికల క్యారమ్ సింగిల్స్ విభాగంలో పి. అలేఖ్య ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికీ ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
09 Apr 2026 - Page 9

స్థానిక నాయకులు కక్కర్ల [illegible] పాల్గొన్నారు.

## చదువు, క్రీడలతోనే మంథని జేఎన్టీయూ కళాశాలకు పేరు ప్రఖ్యాతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



చదువు, క్రీడలతోనే కళాశాలకు పేరు ప్రఖ్యాతలు వస్తాయని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బులుసు విష్ణువర్ధన్ అన్నారు. ఇటీవల హుజూరాబాద్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మంథని జేఎన్టీయూ విధ్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించగా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. బాలుర బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో బి. సాయిదీప్ మరియు సిహెచ్. వంశీ ప్రథమ బహుమతి, బాలికల బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో ఏం.మైత్రి ప్రథమ బహుమతి, బాలికల క్యారమ్ సింగిల్స్ విభాగంలో పి. అలేఖ్య ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య బులుసు విష్ణువర్ధన్  మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# విద్యార్థులకు అభినందన

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** చదువు, క్రీడలతోనే కళాశాలకు పేరు, ప్రఖ్యాతులు ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ అన్నారు. ఇటీవల హుజురాబాద్‌లోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మంథని జేఎన్టీయూ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి పలు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం విద్యార్థులను ఆయన అభినందించారు. బాలుర బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో సాయిదీప్, వంశీ ప్రథమ బహుమతి సాధించారు. బాలికల బాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో మైత్రి ప్రథమ, బాలికల క్యారమ్ సింగిల్స్ విభాగంలో అలేఖ్య ద్వితీయ బహుమతి సాధించింది. పరిపాలన అధికారి సుమన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

Date : 09/04/2026 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో జేఎన్టీయూ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రామగిరి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో జేఎన్టీయూ ఇంజనీ రింగ్ కళాశాల విద్యా ర్థులు తమ ప్రతిభను కనబర్చారు. ఇటీవల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వ హించిన రాష్ట్రస్థాయి బాలుర బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో ప్రతిభ కనబరిచిన సాయిదీప్, సిహెచ్ వంశీ లకు ప్రథమ బహుమతి, బాలికల బాడ్మిం టన్ సింగిల్స్ విభాగంలో మైత్రి ప్రథమ బహుమతి, బాలికల క్యారమ్స్ సింగిల్స్ విభా గంలో అలేఖ్యద్వితీయ బహుమతిని గెలుచు కున్నారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# విజేతలకు ప్రిన్సిపాల్ అభినందన

**మన తెలంగాణ/రామగిరి:** ఇటీవల హైదరాబాద్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన క్రీడాకారులు పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. గెలుపొందిన క్రీడాకారులను కళాశాల ప్రిన్స్‌పాల్ బి విష్ణువర్ధన్ ఒక ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు.బాలికల బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో యం మైత్రి ప్రథమ, క్యారమ్స్ విభాగంలో పి అలేఖ్యకు ద్వితీయ, బ్యాడ్మింటన్ బాలుర డబుల్స్‌లో బి సాయిదీప్, సిహెచ్ వంశీలకు ప్రథమ బహుమతులు వచ్చాయి. కళాశాలకు పేరు తీసుకొని వచ్చారని గెలుపొందిన క్రీడాకారులను ప్రిన్స్‌పాల్ కొనియాడారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సి హెచ్ సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్‌కుమార్ గౌడ్, పాల్గొన్నారు.



